క్లుప్తంగా

ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి



సన్మానిస్తున్న తహసీల్దార్ రాంచందర్‌రావు

రామగిరి: కార్యాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని మంథని ఆర్డీవో కె.సురేశ్ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. రామగిరి తహసీల్ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ధరణి రికార్డులను పరిశీలించారు. ధరణి పోర్టల్‌లో ఎన్ని సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి సమస్యలపై వచ్చే ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని, పరిష్కారానికి సలహాలు, సూచనలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యాలయానికి వచ్చే దరఖాస్తులపై నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవోను తహసీల్దార్ రాంచందర్‌రావు, కార్యాలయ సిబ్బంది సన్మానించారు. డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞం బట్ల మానస, సీనియర్ సహాయకులు సంపత్, ఆర్‌ఐలు మహేశ్, నిహారిక, జూనియర్ సహాయకులు యశ్వంత్ పాల్గొన్నారు.

ఘనంగా గోమాత పూజలు



పూజలో పాల్గొన్న భక్తులు

ఓదెల: ఓదెలలోని శ్రీరామాలయంలో గోమాత పూజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీరామ భక్తులు గోవులను పసుపు, కుంకుమలతో అలంకరించి పూజలు చేశారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గోదావరిఖనిటౌన్: జగిత్యాలలో మంగళవారం జరిగిన ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ పోటీల్లో స్థానిక అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన జె.అనన్య, ఎ.సరళి విద్యార్థినులు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు నవంబర్ 8న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శేఖర్, విద్యాసాగర్ అభినందించారు.

అమరుల సంస్మరణ సభ జయప్రదం చేయాలి

గోదావరిఖని: ఎన్టీపీసీలో నవంబర్ 3న నిర్వహించే అమరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి ఇ.నరేశ్ కోరారు. బుధవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేశారు. నాయకులు ఐ.కృష్ణ, ఎం.కొమురయ్య, కాసిపేట ధర్మేందర్, కాంపెల్లి మల్లేశం, మధుకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన ఆకుల తిరుపతి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. కాగా తిరుపతితో చదువుకున్న తోటి మిత్రులు బుధవారం రూ.20వేలు అందజేశారు. మౌనిక, రవి, సది పాల్గొన్నారు.

మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



రామగిరి: ప్రముఖ పర్యాటక క్షేత్రమైన రామగిరి ఖిల్లా అభివృద్ధికి మంత్రి శ్రీధర్‌బాబు రూ.5కోట్లు కేటాయించినందుకు రత్నాపూర్‌లో మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క, గ్రామశాఖ అధ్యక్షుడు కొండ అంజయ్య, నాయకులు కండె పోచం, బండారి సదానందం, మట్ట రాజ్‌కుమార్, అవినాష్, శ్రీనివాస్, స్వరూప, గట్టయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

రైతులకు అన్యాయం జరగనివ్వను

- ఎమ్మెల్యే విజయరమణారావు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్: తాను ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం రైతులకు అన్యాయం జరగనివ్వను అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండలంలోని ఇప్పలపల్లి, మల్యాల, తారుపల్లి, మీర్జంపేట, కిష్టంపేట, మొట్లపల్లి, చిన్నరాతుపల్లి, పెద్దరాతుపల్లి గ్రామాల్లో బుధవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, సీఈవో కోలేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి పాటుపడాలి

కాల్వశ్రీరాంపూర్: వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల సంక్షేమానికి పాటుపడాలని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. కాల్వశ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులను బుధవారం ఎమ్మెల్యే తన నివాసంలో సన్మానించారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నూతనంగా నియామకమైన చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, సభ్యులు నార్ల విజయలక్ష్మి, కోమల మల్లమ్మ, కదురు మల్లయ్య, కలవేని రాజయ్య, దాగేటి రాంచంద్రం, ఎండీ అబ్దుల్ రసూల్, ఎనగంటి రవి, సలిగంటి రాంచంద్రం, కూనారపు రమేశ్, శివనాత్రి కిషోర్, దొమ్మటి రాజయ్య పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకే కార్డన్‌సెర్చ్



మాట్లాడుతున్న సీఐ ప్రవీణ్‌కుమార్

జ్యోతినగర్: నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధి న్యూపీకే రామయ్యకాలనీలో బుధవారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. కాలనీల్లో అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళలు వేధింపులకు గురైతే నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయొచ్చన్నారు. వాహనాలు నడిపే వారు అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. సరైన పత్రాలు లేని 50 వాహనాలను సీజ్ చేశారు. అనంతరం పత్రాలు ఉన్న వాటిని విడుదల చేశారు. ఎన్టీపీసీ ఎస్సై సతీశ్, పోలీసు సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఘటనపై విచారణ జరపాలి



వినతిపత్రం అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పెద్దపల్లిరూరల్: ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు అస్వస్థతకు గురికావడానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లో బుధవారం పార్టీ నాయకులతో కలిసి కలెక్టర్ శ్రీహర్షకు వినతిపత్రం అందించారు. నాయకులు జక్కుల ముత్తయ్య, గుజ్జుల రాజిరెడ్డి, చంద్రమౌళి, కుమార్, రవీందర్‌రావు, సమ్మయ్య, గట్టయ్య, శ్రీనివాస్, రమేశ్ ఉన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే సక్రమంగా నిర్వహించాలి



పెద్దపల్లిరూరల్: అవగాహన కల్పిస్తున్న కమిషనర్

పెద్దపల్లిరూరల్: మున్సిపల్ పరిధిలో ఇంటింటి సమగ్ర సర్వేను సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ అన్నారు. పెద్దపల్లిలోని కార్యాలయంలో బుధవారం ఎన్యూమరేటర్లకు అవగాహన కల్పించారు. మేనేజర్ శివప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం సింధూర కళాశాల రోడ్‌లోని లక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో బుధవారం రెండో రోజు జరిగిన కార్యక్రమంలో రామగుండం తహసీల్దార్ కుమారస్వామి మాట్లాడారు.

సుల్తానాబాద్: కుటుంబ సమగ్ర సర్వే జయప్రదం చేయాలని ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు.

కమాన్‌పూర్: సమగ్ర కుటుంబ సర్వేలో సర్వే చేసిన ఇంటింటికీ తప్పనిసరిగా స్టిక్కర్ అంటించాలని తహసీల్దార్ వాసంతి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సమగ్ర కుటుంబ సర్వేపై అవగాహన కల్పించారు.

రామగుండం: అంతర్గాం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్యూమరేటర్లకు సర్వే ప్రక్రియపై బుధవారం శిక్షణ శిబిరం నిర్వహించారు.

ఓదెల: కులగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఈవో, మండల ప్రత్యేకాధికారి కె.సంధ్యారాణి ఆదేశించారు. ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎన్యూమరేటర్లతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.

ముత్తారం: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేశ్, తహసీల్దార్ సుమన్ సర్వేపై అవగాహన కల్పించారు.

జూలపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్వేపై మండల ప్రత్యేకాధికారి డా.బి.శంకర్ సూచనలు చేశారు.

పాలకుర్తి: మండల కేంద్రంలో సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతువేదిక భవనంలో ఎంపీడీవో శశికళ, తహసీల్దార్ జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈసమావేశంలో కుటుంబ సర్వేకు సంబంధించిన వివిధ విషయాలపై వారికి పలు సూచనలు చేశారు.

డ్రైనేజీ కాలువలో పడిపోయిన జేసీబీ



గోదావరిఖని/కోల్‌సిటీ: స్థానిక మేదరిబస్తీ నుంచి తిరుమల్‌నగర్ వైపు వెళ్తుండగా బుధవారం సీసీ డ్రైనేజీ పక్కనున్న సీసీరోడ్డు కుంగిపోయి జేసీబీ కాలువలో పడిపోయింది. సీతానగర్ కూరగాయల మార్కెట్‌వద్ద పైపులు తీసివేసి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో జేసీబీ ఆపరేటర్ శేఖర్, పక్కనే ఉన్న వెంకట్‌కు గాయాలయ్యాయి. వారిని చికిత్స కోసం ఆసుపత్రికి పంపించారు.

ఆలయాల అభివృద్ధికి రెండు కమిటీలు

రామగిరి: మండలంలోని నాగెపల్లిలోని ఆలయాల అభివృద్ధి కోసం గ్రామంలోని హనుమాన్ ఆలయంలో బుధవారం రెండు కమిటీలు వేర్వేరుగా ఏర్పాటు చేసుకున్నారు. ఒక వర్గం కమిటీ చైర్మన్‌గా ఏగోలపు అంజయ్య, వైస్ చైర్మన్లుగా ఎర్రం శంకర్, గొల్లపల్లి రాయమల్లు, ప్రధాన కార్యదర్శులుగా నాడెం శ్రీనివాస్, పోలు మధుకర్, కార్యదర్శిగా పొన్నం రమాదేవి, కోశాధికారిగా బాద్రపు శ్రీనివాస్, సభ్యులను నియమించారు. మరొక వర్గం ఆలయ కమిటీ చైర్మన్‌గా వేగోలపు శ్రీనివాస్‌గౌడ్, గౌరవ అధ్యక్షులుగా పూదరి సత్యనారాయణగౌడ్, కొండవేన ఓదెలుయాదవ్, గౌరవ సలహాదారులుగా నాడెం లింగయ్య, పొన్నం రామన్న, వేగోలపు భానుగౌడ్, పొన్నం కొమురయ్య, టెంట్ శ్రీనివాస్, నస్పూరి రాయమల్లు, ఉపాధ్యక్షులుగా మట్ట శంకర్, గద్దల శంకర్, ప్రధాన కార్యదర్శిగా కొండవేన ప్రభాకర్, కార్యదర్శులుగా గండి సత్యనారాయణ, వేగోలపు క్రాంతిగౌడ్, కోశాధికారిగా వేగోలపు రాజాబాబుగౌడ్, సభ్యులను నియమించారు.

ఇండియన్ గ్యాస్ కస్టమర్‌కు సిల్వర్ కాయిన్

ధర్మారం: మండల కేంద్రంలోని రాంసాయి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలో బుధవారం డ్రా తీయగా వెల్గటూర్ మండలం పుట్నూర్‌కు చెందిన వేల్పుల ఆకాంక్ష సిల్వర్ కాయిన్ గెలుపొందారు. అక్టోబర్‌లో గ్యాస్ స్టవ్ తీసుకున్న కస్టమర్లకు కార్డులు మంజూరు చేశారు. కార్డు నెంబర్లను డ్రా తీయగా ఆకాంక్ష డ్రాలో గెలుపొందగా 25గ్రాముల సిల్వర్ కాయిన్ డిస్ట్రిబ్యూటర్ ప్రవీణ్‌కుమార్ అందించారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా శ్రీనివాస్

ఓదెల: ఓదెల డిప్యూటీ తహసీల్దార్‌గా శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు పనిచేసిన అనిల్‌కుమార్ జూలపల్లికి బదిలీ అయ్యారు.

సంక్షిప్త వార్తలు

• మిస్సింగ్ కేసు నమోదు

ఫెర్టిలైజర్‌సిటీ: ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాలకుర్తి మండలం ఎల్కలపల్లికి చెందిన కాంతం దేవిప్రియ (మమత, 34) భర్త కమటం సాగర్ మధ్య గొడవలు జరుగుతున్నాయి. కాంతం దేవిప్రియ ఈనెల 26న నుంచి కనిపించడం లేదని తండ్రి కాతం నర్సయ్య బుధవారం ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎన్టీపీసీ ఎస్సై కె.సతీశ్ మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

• గీత కార్మికుడికి గాయాలు

పాలకుర్తి: మండలంలోని రాణాపూర్ గ్రామానికి చెందిన పులి పోచయ్య(63) అనే గీతకార్మికుడికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పోచయ్య రోజూలాగే కల్లు గీసేందుకు వెళ్లి నిచ్చెన సాయంతో ఈతచెట్టు ఎక్కి కల్లుగీస్తుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. దీంతో అతని కుడిచేయి ఎముక విరిగింది. కాలు, నడుముకు కూడా గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

• నవంబర్ 2న దేవునిపల్లి జాతరకు వేలం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలంలోని శ్రీలక్ష్మి నరసింహస్వామి జాతర సందర్భంగా టెంకాయ, లడ్డుప్రసాదం, పుట్నాలు పేలాల అమ్మకం కోసం నవంబర్ 2న ఆలయంలో వేలం నిర్వహించనున్నట్లు ఈవో ముద్దసాని శంకరయ్య తెలిపారు. ఆసక్తి గలవారు రూ.100 చెల్లించి దరఖాస్తు ఫారం పొంది వేలంలో పాల్గొనవచ్చన్నారు. టెంకాయల విక్రయం కోసం రూ.50వేలు, లడ్డు, పులిహోర ప్రసాదం కోసం రూ.50వేలు, పేలాలు, పుట్నాల అమ్మకం కోసం రూ.10వేలు డిపాజిట్‌గా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

• ఆలయంలో రుద్రాభిషేకం

సుల్తానాబాద్: పట్టణంలోని శివాలయంలో మాస శివరాత్రి సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ–భాగ్యలక్ష్మి దంపతులు పలు రకాల పండ్లతో రుద్రాభిషేకం చేశారు. ఆలయ అర్చకులు వల్లకొండ మఠం మహేశ్, రజిత హాజరై భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

• ఘనంగా ఉత్తర నక్షత్ర పడిపూజ

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి శ్రీఅయ్యప్పస్వామి ఉత్తర నక్షత్ర పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఉత్తర నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు ఉదయం శ్రీఅయ్యప్పస్వామి మూల విరాట్‌కు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన గురుస్వామి శ్రీఅద్దెంకి సారంగచారి ఆధ్వర్యంలో రాత్రి పదునెట్టాంబడి పూజను వైభవంగా నిర్వహించారు. 18 మెట్లకు ప్రత్యేక పూజలు చేసి 18పడులు వెలిగించారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

• కాల్వశ్రీరాంపూర్‌లో వర్షం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. వరికోతల సమయంలో వర్షం కురవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు కేవలం 30శాతం వరికోతలు జరిగాయి. వర్షం ప్రభావంతో గింజలు రాలే ప్రమాదం ఉందని, దీంతో రైతులు నష్టపోతారని అన్నదాతలు వాపోతున్నారు.

• ఓదెలలో..

ఓదెల: మండలంలో బుధవారం వర్షం కురవడంతో ఐకేపీ సెంటర్‌లోని ధాన్యం తడవకుండా రైతులు టార్పాలిన్ కప్పారు. మండలంలో కొలనూర్, ఓదెల, పొత్కపల్లి, కనగర్తి గ్రామాల్లో వర్షం కురవడంతో రైతులు ఆందోళన చెందారు.

• ఉరేసుకొని డ్రైవర్ ఆత్మహత్య

ముత్తారం: మండలంలోని కేశనపల్లికి చెందిన అలువోజ్ వెంకటేశ్(24) లారీ డ్రైవర్ మంగళవారం రాత్రి ఇంట్లో చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మద్యం మత్తులో వచ్చిన వెంకటేశ్ ఉరేసుకొని చనిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తండ్రి స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ పేర్కొన్నారు.

• గుంజపడుగును మండలంగా ప్రకటించాలి

మంథని: నియోజకవర్గంలోని గుంజపడుగును మండలంగా ప్రకటించాలని బీజేపీ మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ ఒక ప్రకటనలో కోరారు. గతంలో మండల ఏర్పాటుకు ఎన్నో పోరాటాలు చేసినా ఫలితం లేకుండా పోయిందని, ప్రస్తుత పాలకులు ఎన్నికల హామీలో భాగంగా మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామం అభివృద్ధి చెందిందన్నారు.

• పెండింగ్ వేతనాలు ఇప్పించాలి

సుల్తానాబాద్: గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పెండింగ్ వేతనాలు ఇప్పించాలని డీపీవో వీరబుచ్చయ్యను కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డీపీవో కార్యాలయంలో ఆయనను కలిసి విన్నవించారు.

• బాలుడికి పరామర్శ

కోల్‌సిటీ: నగరంలోని టెంపుల్ రోడ్‌లో బుధవారం వీధికుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి గోదావరిఖని జీజీహెచ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సయ్యద్ హమీద్ చిన్న కుమారుడిని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. స్వయంగా ఆస్పత్రికి వచ్చి బాలుడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. బాలునికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. నగర డిప్యూటీ మేయర్ మేడిపల్లి అభిషేక్‌రావు, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, మైనార్టీశాఖ అధ్యక్షులు అధారుద్దీన్ ఉన్నారు.

• పనిస్థలాల్లో భద్రతకై పోరాడుదాం

జ్యోతినగర్: మహిళా కార్మికులు, ఉద్యోగులు నిర్వహించే పనిస్థలాల్లో భద్రతకు పోరాడుదామని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ఈ.నరేశ్, చిలుక శంకర్, పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.జ్యోతి అన్నారు. బుధవారం ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లో చేపట్టిన నిరసనలో పాల్గొని మాట్లాడారు.



పెద్దపల్లి మండలం కొత్తపల్లి శివారులోని ఆర్‌అండ్‌బీ రహదారి మధ్యలోనిదీ విద్యుత్ స్తంభం. నడిరోడ్డుపై విద్యుత్ స్తంభం ఇలా ఉండడంతో వాహనదారులు తరచూ దాన్ని ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ మార్గంలో ఇలాంటి విద్యుత్ స్తంభాలను సరిచేసిన అధికారులు.. ఈ ఒక్క దాన్నే ఇలా వదిలేయడంపై విమర్శలు వస్తున్నాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

కాంట్రాక్టు కార్మికులకు అండగా ఐఎన్‌టీయూసీ



లోగో ఆవిష్కరిస్తున్న జనక్ ప్రసాద్

రామగిరి: సింగరేణి సంస్థలో పనిచేస్తున్న దాదాపు 25వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఐఎన్‌టీయూసీ అండగా ఉంటుందని రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు. సెంటినరీకాలనీ శ్రీపాదభవన్‌లో బుధవారం ఐఎన్‌టీయూసీ కాంట్రాక్టు కార్మికుల యూనియన్‌ను స్థాపించి లోగోను ఆవిష్కరించారు. ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది అసంఘటిత, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచేలా సీఎం రేవంత్‌రెడ్డి కనీస వేతన సలహా మండలి ఏర్పాటు చేసి తనను చైర్మన్‌గా నియమించారని తెలిపారు. 73 రకాల క్యాడర్ల జీతాలు పెంచేలా నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు సంబంధించి ఈపీ ఆపరేటర్, మైనింగ్ స్టాఫ్ విషయంలో కార్మికుల పక్షాన యాజమాన్యంతో పోరాటం చేస్తామన్నారు. నాయకులు నరసింహారెడ్డి, ధర్మపురి, మద్రి ఓదెలు, సందెల కుమార్, ఉడుత శంకర్, కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా



మాట్లాడుతున్న సీఐ ఎస్.ప్రసాద్‌రావు

యైటింక్లయిన్‌కాలనీ: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని టూటౌన్ సీఐ ఎస్ ప్రసాద్‌రావు అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రామగిరి మండలం చందనాపూర్‌లో మంగళవారం రాత్రి నిర్వహించిన పోలీస్ నైట్‌హాల్ట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే గ్రామాల్లో పోలీస్ నైట్‌హాల్ట్ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. టూటౌన్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది కనకయ్య, రాజయ్య పాల్గొన్నారు.

మంత్రిపై అర్థరహిత ఆరోపణలు చేస్తే ఊరుకోం

ముత్తారం: మంత్రి శ్రీధర్‌బాబుపై అర్థరహిత ఆరోపణలు చేస్తే ఊరుకొనేది లేదని, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు మతి భ్రమించిందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. ముత్తారం కేజీబీవీలో అసలేం జరిగిందో వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కేజీబీవీలో అస్వస్థతకు గురైన బాలికల ఆరోగ్యం క్షేమం కోసం మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. విచారణలో నిజాలు బయట పడతాయన్నారు. సింగిల్‌విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, కాంగ్రెస్ నాయకులు మద్దెల రాజయ్య, దాసరి చంద్రమౌళి, మల్యాల రాజయ్య, బక్కతట్ల వినీత్, శ్రీనివాస్, విజయ్, రామస్వామి ఉన్నారు.



పెద్దపల్లిరూరల్: గాయత్రీ కాలేజీలో వేడుకలు



గోదావరిఖనిటౌన్: లక్ష్మీపూజలో విద్యార్థులు



పాలకుర్తి: యూనివర్సల్ పాఠశాలలో..



ఎలిగేడు: సుల్తాన్‌పూర్ పాఠశాలలో..

పాఠశాలలు, కళాశాలల్లో దీపావళి వేడుకలు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని గాయత్రీ జూనియర్ కాలేజీలో బుధవారం ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. కళాశాల ఆవరణను దీపాలతో అలంకరించారు. చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కుమార్ పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో..

గోదావరిఖనిటౌన్: స్థానిక మార్కండేయకాలనీలోని నారాయణ పాఠశాలలో బుధవారం ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. లక్ష్మీదేవికి పూజలు నిర్వహించి దీపాలు వెలిగించి పూలతో అలంకరించారు.

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో దీపావళి వేడుకలు నిర్వహించారు. ఎంఈవో నరేంద్రచారి, పాఠశాల హెచ్‌ఎం అప్పిడి సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

పాలకుర్తి: మండల పరిధిలోని జీడీనగర్ గ్రామ యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలతో పాటు ఈసాలతక్కళ్లపల్లి జేమ్స్ మోడల్ పాఠశాలలో బుధవారం ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు.

ఇసుక వేలం

రామగిరి: అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడిన ఐదు ట్రాక్టర్ల ఇసుకను నవంబర్ 4న వేలం వేయనున్నట్లు తహసీల్దార్ రాంచందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఉదయం 11 గంటలకు హాజరై తహసీల్ కార్యాలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనాలని సూచించారు.